క్లుప్తంగా

లక్ష్యాలను చేరుకోవాలి


మాట్లాడుతున్న జీఎం జక్కం రమేష్

సత్తుపల్లిరూరల్: బొగ్గు ఉత్పత్తి, రవాణాలో మార్చి నెల వరకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సింగరేణి జీఎం జక్కం రమేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.. మార్చినెలకు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏజీఎం రఘురామిరెడ్డి, పీఓలు ఎస్.వెంకటాచారి, ఎంవీ.నర్సింహారావు, లక్ష్మణమూర్తి, కోటిరెడ్డి, ఏఎస్ఓ బంగారు శ్రీనివాస్, ఎస్ఓఎం నర్సింహారావు, మదన్ మోహన్, క్వాలిటీ అధికారులు పాల్గొన్నారు.

పొంగులేటి విరాళం


నగదు అందిస్తున్న శ్రీనివాసరెడ్డి

కారేపల్లి: మండలంలోని గుంపెళ్లగూడెం గ్రామంలో నిర్మించనున్న సమ్మక్క సారక్క గద్దెల నిర్మాణానికి మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి రూ.15వేలు విరాళాన్ని గ్రామ పెద్దలకు బుధవారం ఖమ్మంలో అందించారు. కార్యక్రమంలో మాధారం సర్పంచ్ అజ్మీర నరేష్, నాయకులు తిరుపతిరావు, నాగేశ్వరరావు, హనీఫ్, బందేలి, సైదులు, కిషన్ పాల్గొన్నారు.

కుర్చీలు వితరణ

కొణిజర్ల: ఐసీడీఎస్ ఖమ్మం రూరల్ ప్రాజెక్ట్ కొణిజర్ల మండలం తనికెళ్ల సర్కిల్ పరిధిలోని ఉప్పలచలక గ్రామంలో అంగన్వాడీ-2 కేంద్రంలో బుధవారం పరిశ సీతారత్నం ట్రస్టు చైర్మన్ పరిశ పుల్లయ్య చిన్నారులకు కుర్చీలు వితరణ చేశారు. చిన్నారులకు 15, గర్భిణులకు 5 కుర్చీలను అంగన్వాడీ టీచర్ బిందుకు స్థానిక సర్పంచ్ భూక్యా మాన్‌సింగ్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లోకేష్, ఉపాధ్యాయుడు కోట్యా, అంగన్వాడీ-1 టీచర్ స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

కారేపల్లి: మండలంలోని గేటుకారేపల్లి(మేకల తండా) ఆశ్రమ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు బుధవారం ఆల్ఇన్‌వన్ స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

ముదిగొండ: రైతుల ఫాంమ్రోఫారంలో పెంచుకునే కోళ్ల కోసం ప్రభుత్వం ఎక్కువ శాతం మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఫాంమ్రోఫారం జిల్లా అధ్యక్షుడు మీగడ శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఖమ్మం జిల్లా బాయిలర్ ఫారం రైతులు, మెడికల్ ప్రతినిధుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మీగడ శ్రీనివాస్ యాదవ్‌కు శాలువ కప్పి సన్మానించారు. ఫామ్రోఫారం రైతులు నాగిరెడ్డి, కార్యదర్శి నాగరాజు, శంకర్, శ్రీను, రమేష్, వీరబాబు, ఎల్లేష్ లు పాల్గొన్నారు.

ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వస్తుసేవల కొనుగోలు సందర్భంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రిన్సిపాల్ రామచంద్రరావు, వాణిజ్య విభాగాధిపతి డాక్టర్ ఎ.సారంగపాణి వివరించారు. అనంతరం జంతుశాస్త్ర అధ్యాపకునిగా పని చేసిన డాక్టర్ వి.కృష్ణకుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఎన్.శ్రీనివాసరావు, ప్రోగ్రాం అధికారి డి.బంగారి, డాక్టర్ కె.విజయ్‌కుమార్, రాంబాబు, రవికుమార్, నేతాజీ, మధు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 'సాయిస్ఫూర్తి' విద్యార్థులు

సత్తుపల్లిరూరల్: మండలంలోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ప్రముఖ హైద్రాబాద్ ఎస్పీఆర్ హ్యూమన్ క్యాపిటల్ సొల్యూషన్స్ కంపెనీ వారు బుధవారం ఇంజనీరింగ్ 4వ సంవత్సరం విద్యార్థులకు టాస్క్ సహకారంతో క్యాంపస్ నిర్వహించారు. ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలకు 62మంది విద్యార్థులకు 30 మంది విద్యార్థులు వివిధ కేటగిరి ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ట్రెనింగ్, అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డీఎస్వీ కృష్ణారెడ్డి తెలిపారు. ఉద్యోగ అర్హత సాధించిన విద్యార్థులకు రాజ్యసభ సభ్యులు, కళాశాల చైర్మన్ బండి పార్థసారధిరెడ్డి, విపాసన ఎడ్యుకేషన్ ట్రస్టీ బండి నివేదలతో పాటు కళాశాల కరస్పాండెంట్ ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ శేషారత్నకుమారి, డైరెక్టర్ విజయ్‌కుమార్, కళాశాల చీఫ్ కౌన్సిలర్ వెంకటజవహర్, టాస్క్ ఇన్‌చార్జ్ సంతోష్‌కుమార్‌లు అభినందనలు తెలిపారు.

గడువులోగా పనులు.. పూర్తయ్యేనా..?

- సీసీ రోడ్ల పనులు చేయించడంలో అధికారుల నిర్లక్ష్యం
- 60 శాతం మేర పనులు పూర్తి
- ప్రతీ ఏటా వెనక్కి వెళ్లుతున్న గ్రాంటు


సీసీ నిర్మాణానికి మోక్షం కలగని బాణాపురం రహదారి

ముదిగొండ: గ్రామాల్లో మట్టి రోడ్ల అభివృద్ధి కోసం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా కూలీలు, పనినిష్పత్తిని అనుసరించి కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది నిధులు మంజూరు చేస్తోంది. ఇందులో భాగంగానే 2022-23 ఆర్థిక సంవత్సరంలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం మధిర నియోజకవర్గంలోని చింతకాని, ముదిగొండలకు రూ.1.29కోట్ల రూపాయలను మంజూరు చేశారు. ప్రజాప్రతినిధులు ముదిగొండ మండలంలో మొత్తం 36 పనులను గుర్తించగా ఇంజనీరింగ్ అధికారులు నిధులు మంజూరు చేశారు. వీటికి జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. పలు గ్రామాల్లో చాలా చోట్ల సీసీ రోడ్ల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నారు. కాగా ఈ నిధులతో చేపట్టే పనులు మార్చి 31లోపే పూర్తిచేయాల్సి ఉంది. ఈ ఆర్థిక సంవత్సరం మారిందంటే నిధులు మురిగిపోతాయి. ప్రస్తుతం గడువు ఇంకా 15 రోజులు మాత్రమే మిగిలి ఉంది. ముదిగొండ మండలంలో 25 పంచాయతీల్లో 33గ్రామాలున్నాయి. గుర్తించి పనుల్లో ఇప్పటి వరకు సుమారు 60శాతం పనులు పూర్తైనట్లు తెలుస్తోంది. కాగా మిగిలిన 40శాతం చేయాలంటే అధికారులకు సవాలనే చెప్పవచ్చు. అసలే పంచాయతీరాజ్ విభాగంలో అధికారుల కొరత ఉంది. తక్కువ సమయంలోనే ఈ గ్రామాలను అన్నింటినీ తిరిగి అభివృద్ధి పనులు చేయించాలంటే కొంత పనిభారమే. దీనికి తోడు పెద్ద సంఖ్యలో పనులు మంజూరు కావడంతో మెటిరీయల్, కూలీల కొరత ఏర్పడనుంది. ఇప్పటికే గడువు దగ్గరకు వస్తోంది. అధికారులు త్వరగా పనులు పూర్తిచేయాలని ప్రజాప్రతినిధులకు సూచిస్తున్నారు. మరి అధికారులు నెలాఖరులోపు పనులు పూర్తి చేస్తారో లేదో వేచిచూడాల్సిందే.. ఈలోపు పనులు పూర్తి చేస్తేనే జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నుంచి నిధులు చెల్లింపునకు అవకాశం ఉంటుంది. లేని పక్షంలో ఏడాదిలోపులో మంజూరైన నిధులను ఎప్పుడైనా వాడుకోవచ్చు.

సకాలంలో పూర్తి చేయిస్తాం..

సీసీరోడ్లను సకాలంలో పూర్తి చేయిస్తాం. వచ్చిన నిధులను పూర్తిగా వినియోగించేలా చూస్తాం. ఆర్థిక సంవత్సరం ముగింపు లోపే పనులు పూర్తి చేసేలా కృషి చేస్తాం. ఇప్పటికే చాలా పూర్తి చేశాం.

– రాంబాబు, పీఆర్ఏఈ, ముదిగొండ

వారంలో పనులు మొదలు పెడతాం..



బాణాపురంలో గత కొద్ది సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారులకు వారంలో పనులు మొదలుపెడతాం. అధికా రులు వెంటనే నిధులు మంజూరు చేయిస్తే.. రహదారులు మెరుగుపడతాయి.

– సీతారామయ్య, మాజీ ఎంపీటీసీ, బాణాపురం

వైభవంగా రాములోరి విగ్రహ ప్రతిష్ఠ


ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్

పెనుబల్లి: మండలంలోని యడ్లబంజర్‌లో బుధవారం సీతారాముల లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య నాభిశిల ప్రతిష్ఠించి, సీతారామచంద్రస్వామి విగ్రహాలను, ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున భక్తులు హాజరై నవదాన్యాలతో సీతమ్మ వద్ద పూజలు చేశారు. అనంతరం వేడుకలకు సండ్ర వెంకటవీరయ్య, మాజీ మంత్రి సంభానీ చంద్రశేఖర్‌లు వేరు వేరుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలోల రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి రామిశెట్టి మనోహర్ నాయుడు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాజబాబు, ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, కాంతయ్య, శ్రీనివాస్, కమలాకర్, వెకంటేశ్వర్లు, నరేంద్ర, వెంకటేశ్వరరావు, రామకృష్ణ రెడ్డి, రవి, సీతారాములు, లక్ష్మణ్, కాసులు తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాం జయంతి వేడుకలు


తల్లాడ: కాన్షీరాం జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న బీఎస్పీ నాయకులు

తల్లాడ/ఏన్కూరు/కల్లూరురూరల్: బహుజ్ సమాజ్‌పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మాన్యశ్రీ కాన్షిరాం 89వ జయంతి వేడుకలు బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ తల్లాడ, ఏన్కూరు, కల్లూరు మండలాల్లోని ప్రధాన కూడల్లలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో బిఎస్పీ ఇన్‌చార్జ్ పుల్లయ్య, సత్తుపల్లి అసెంబ్లీ ఇన్‌చార్జ్ చంద్రమోహన్, నాయకులు వెంకటనారాయణ, సుభానీ, రాంబాబు, నరేష్, నర్సింహారావు, రాకేష్, బాలజీ, నవీన్, వేణుగోపాల్, విజయ్, అర్జున్‌రావు, యాదాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా బార్ అసోసియేషన్ కార్యవర్గం

మధిర: మధిర బార్ అసోసియేషన్‌ను 2023-24 సంవత్సరానికి సంబంధించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోజడ్ల పుల్లారావు, ప్రధాన కార్యదర్శిగా చావలి రామరాజు, ఉపాధ్యక్షుడిగా నెల్లూరు రవి, సంయుక్త కార్యదర్శిగా పుట్టా శ్రీనివాసరావు, కోశాధికారిగా కాకాని విజయ్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి వాసిరెడ్డి వెంకటేశ్వరరావు బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.ధీరజ్ కుమార్, అదనపు జూనియర్ జడ్జి పి.కార్తీక్ రెడ్డి చేతులమీదగా సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ.. కొత్త కార్యవర్గాన్ని అభినందించి బెంచి, బార్ మధ్య సమన్వయంతో సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. నూతన భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకునే విధంగా అందరూ పనిచేయాలని కోరారు. నూతన కార్యవర్గాన్ని న్యాయవాదులు అభినందించారు.


నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న న్యాయమూర్తులు

భట్టి చొరవతోనే సాగర్ జలాలు


సాగర్ జలాలను పరిశీలిస్తున్న సుధాకర్‌రెడ్డి

ఎర్రుపాలెం: సీఎల్పీ నేత, స్థానిక ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క చొరవతోనే కట్లేరుకు, పంటలకు సాగర్ జలాలను ప్రభుత్వం విడుదల చేసినట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం కాల్వలో ప్రవహిస్తున్న సాగర్ జలాలను స్థానిక నాయకులతో కలిసి సుధాకర్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహారావు, కృష్ణారావు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

వైరా: చిరు వ్యాపారులకు పట్టాలు మంజూరు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులు బుధవారం ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్‌కు వినతిపత్రం అందించారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని పాత కూరగాయల మార్కెట్ వరకు రోడ్డు పక్కన వ్యాపారం చేసుకుంటున్న వీరికి పట్టాలు అందించాలన్నారు. గత 70 ఏళ్లుగా చిరు వ్యాపారులు చేసుకుంటున్న వారి దుకాణాల సమీకృత మార్కెట్ పేరుతో తొలగించి వారి పొట్టలు కొట్టారన్నారు. దుకాణ సముదాయంలో అవకాశం కలిపిస్తామని నమ్మించి అధికారులు మోసం చేశారన్నారు. దీనిపై సంబంధిత అధికారులతో మాట్లాడుతానని ఎమ్మెల్యే రాములునాయక్ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గోపాలరావు, రామకృష్ణ, రాఘవరావు, షేక్ షరీఫ్ కొండ, చలపతి, అశోక్, వెంకటి పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరాహార దీక్ష

కల్లూరు: 'డబుల్'ఇళ్ల ఎంపికలో అన్యాయం జరిగిందని చేస్తున్న రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన ఈ దీక్షా శిబిరాన్ని నేరుగా డబుల్ గృహాల వద్దకు మార్చి వంటావార్పు నిర్వహించారు. మాకు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదన్నారు. సంఘటనా స్థలానికి ఎస్సై పి.రఘు సందర్శించారు. రెవెన్యూశాఖ నుంచి ఫిర్యాదులు వస్తే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరి, నాగమణి, ఎస్‌కే.జమీల, మస్తాన్‌బీ, కృష్ణవేణి, పరహాన, రజియా తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్ష

ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు మొదటి రోజు బుధవారం సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల వ్యాప్తంగా అన్ని మండలాల్లోని పాఠశాలల్లో ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నిమిషం నిబంధన విధించడంతో విద్యార్థులు అరగంట ముందే కేంద్రానికి చేరుకున్నారు. అధికారులు విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రాలకు అనుమతించారు. పరీక్షా కేంద్రం వద్ద తాగునీటి, వైద్య, విద్యుత్ సౌకర్యాలతో పాటు 144 సెక్షన్‌ను ఏర్పాటు చేసినట్లు ఎస్సైలు, అధికారులు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్


మధిర: పరీక్ష కేంద్రం వద్ద గుమికూడిన విద్యార్థులు


వైరాలో సైన్స్ ల్యాబ్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు


ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..


సత్తుపల్లిటౌన్: విద్యార్థులను తనిఖీ చేస్తున్న దృశ్యం


చింతకాని: నాగులవంచ పరీక్ష కేంద్రం వద్ద నంబర్లను చూసుకుంటున్న విద్యార్థులు


ఏన్కూరులో..


కల్లూరు పరీక్షా కేంద్రంలో..


బోనకల్‌లో..


ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో పరీక్షకు హాజరైన విద్యార్థులు


కారేపల్లిలో..

దివ్యాంగులకు ఫిజియోథెరపీ


ఫిజియోథెరపీ సేవలు అందిస్తున్న వైద్యురాలు వసంత

చింతకాని: దివ్యాంగులకోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపీ వైద్యురాలు వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో బుధవారం ఫిజియోథెరపీ వైద్యసేవలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో పాక్షిక అంగవైకల్యం కల్గిన పిల్లలకు ఉచితంగా ఈ సేవలను అందిస్తున్నామన్నారు. ఫిజియోథెరపీ సేవలతో పిల్లల్లో శారీరక, మానసిక పరిపక్వత కనబడుతుందని తెలిపారు. ప్రతీ బుధవారం నిర్వహించే ఈ సేవలను వినియోగించుకోవాన్నారు. పాక్షిక అంగవైకల్యం కల్గిన పిల్లలకు అవసరమైన పరికరాలు అందించడం జరుగుతుంది. కార్యక్రమంలో ఐఈఆర్పీలు కేఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, సీఆర్పీ తిరపయ్య, భవిత కేంద్రం సంరక్షురాలు ఆరికొట్ల లలితకుమారి, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు అందించాలి



కార్మికులతో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు శరత్

సత్తుపల్లిరూరల్: గ్రామపంచాయతీ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు ఎ.శరత్ తెలిపారు. బుధవారం ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలో పంచాయతీ కార్యాలయంలో ఉరి వేసుకొని చనిపోయిన కొంగరి బాబు(32) వారి కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, భార్య దేవిలక్ష్మికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరు మొక్కలకు నీళ్లు పోయటం, ట్రాక్టర్ నడపటం, ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించటం, మురుగు కాలువలు శుభ్రం చేయటం వివిధ రకాల పనులు చాలీచాలనిజీతాలతో పని చేస్తున్నారన్నారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికులకు పెండిగ్ వేతనాలను చెల్లించాలన్నారు. లేని యెడల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో ప్రగతి శీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు గంగరాజు, బి.వెంకటేష్, చిట్టెమ్మ, సీతారాములు, నిలమ్మ పాల్గొన్నారు.

ఎంపీ నామా జన్మదిన వేడుకలు

ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఎంపీ చల్లగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు పలు ఆలయాల్లో పూజలు, చర్చిలో ప్రార్థనలు చేశారు. అనంతరం ఆస్పత్రుల్లో పండ్లు, రొట్టెలు, పలు అనాథ, వృద్ధాశ్రమాలలో అన్నదానాలు, నిరుపేద మహిళలకు చీరలు, రక్తదానాలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


సత్తుపల్లి: కేక్‌కట్ చేసి తినిపిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య


వైరాలో ఎమ్మెల్యే రాములునాయక్‌కు కేక్ తినిపిస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలు


ముదిగొండ: ఎంపీ నామా జన్మదినం సందర్భంగా విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న దృశ్యం


కల్లూరు: మహిళలకు చీరలు అందజేస్తున్న సుధాకరాచారి

సేవాసదనంలో అన్నదానం

మధిర: పట్టణంలోని మానసిక వికలాంగుల సేవాసదనంలో మానసిక వికలాంగులకు ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా బుధవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, వైస్ చైర్ పర్సన్ శీలం విద్యాలత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావూరి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధికి నామా చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. బీఆర్ఎస్ మధిర నియోజకవర్గం సోషల్ మీడియా విభాగం ఇన్‌చార్జ్ తాళ్లూరి హరీష్ బాబు ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం కింద ఇద్దరు నిరుపేద విద్యార్థులకు రూ.5వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, బిక్కి కృష్ణ ప్రసాద్, బీవీఆర్, కూనా నరేందర్ రెడ్డి, గద్దల రాజా తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు


వైరా: స్థానిక శాంతినగర్‌లో ట్రాక్టర్, కంటైనర్ లారీ ఢీకొన్న సంఘటనలో బుధవారం ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వైరా నుంచి ఖమ్మం వెళ్తున్న కంటైనర్ ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్‌లో ఉన్న బానోత్ రాధకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆమెను వైరా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు.

సత్తుపల్లిటౌన్: ద్విచక్రవాహనంపై వెళ్తున్న ఇద్దరిని గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం సత్తుపల్లిలో చోటు చేసుకుంది. పట్టణంలోని గుడిపాడుకు చెందిన తురుపాటి సురేష్, రమేష్‌లు ద్విచక్రవాహనంపై బస్టాండ్ వైపు నుంచి పాతసెంటర్ వైపు వెళ్తుండగా పెట్రోల్‌బంక్ సమీపంలో వెనుక నుంచి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన సురేష్, రమేష్‌లను స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు.


వ్యక్తిపై దాడి కేసు నమోదు..

బోనకల్: మండలంలోని ముష్టికుంట్లలో ఓ వ్యక్తిపై దాడి చేసిన ఘటనకు సంబంధించి పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన బందం సైదులు ఇంటి ఆవరణలోకి అదే గ్రామానికి చెందిన పండగ రవి గేదె రావడంతో మాటామాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది. దీంతో సైదులుపై రవి దాడి చేయగా తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఈమేరకు సైదులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కవిత తెలిపారు.

అటెన్షన్ ప్లీజ్



ప్రజల ఇబ్బందులు పట్టవా..?



ముదిగొండ మండలంలోని పలు ప్రధాన రహదారులు గుంతలతో అధ్వాన్నంగా మారాయి. నేషనల్ హైవే పనుల్లో భాగంగా పెద్ద పెద్ద టిప్పర్లు ఈ రహదారులపై మట్టిని తరలిస్తున్నారు. సువర్ణాపురం, న్యూలక్ష్మీపురం, ముదిగొండలోని ప్రధాన రహదారులు మట్టి టిప్పర్ల వలన దుమ్ముతో పాటు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. దీంతో వాహనదారులు ఈ గుంతల్లో పడి ప్రమాదాలకు గురౌతున్నారు. కానీ సంభందిత అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలపై ఏమాత్రం చొరవ తీసుకోవడంలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైన అధికారులు ఈ గుంతలను పూడ్చి, దుమ్ము లేవకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. - ముదిగొండ

ప్రశ్నించాల్సిన అధికారి : రాజేష్, ఆర్అండ్‌బీ జేఈ, మధిర
సెల్ నంబర్ : 9912340678